అభిమానులలో సేవాస్ఫూర్తిని నింపి నడిపించే దీపం చిరంజీవి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన "వాల్తేరు వీరయ్య" విజయోత్సవ సంబరాలను మరియు మెగా ప్రిన్స్ "వరుణ్ తేజ్" జన్మదిన వేడుకలు స్థానిక ఎస్.సి.ఎస్ థియేటర్‌లో జిల్లా చిరంజీవి యువత కార్యదర్శి పిడుగు సతీష్, అంజనీ పుత్ర చిరంజీవి సంఘం అధ్యక్షుడు కోయ్యాన లక్ష్మణ యాదవ్,కార్యదర్శి లోపింటి కళ్యాణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్ రావు, జనసేన ఉత్తరాంధ్ర వీర మహిళా కో ఆర్డనేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్, థియేటర్ మేనేజర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో జనసేన నాయకులు గురాన అయ్యలు మాట్లాడుతూ మెగాభిమానులకు సేవాస్ఫూర్తిని నింపి, తాను ఎంచుకున్న సేవామార్గంలో రక్తదానం, నేత్రదానం తదితర అనేక సేవలు చేస్తూ ఆపదలో ఉన్న అభిమానులకు,సినీ పరిశ్రమలో ఉన్న తోటి నటీనటులకు, సినీ కార్మికులకు ఆర్థికంగా ఆదుకుంటూ సినీ పరిశ్రమకు పెద్దదిక్కుగా, ఆపంద్బాందువుడుగా చిరంజీవి వ్యవహరిస్తున్నారని, మెగా బ్రదర్స్ చేస్తున్న నిస్వార్థ సేవలకు ప్రజల్లో ఆదరణ చూడలేక కొందరు వైసీపీ అజ్ఞానులు చిరంజీవి, వారి కుటుంబ సభ్యులపై అవాక్కులు, చవాకులు వాగుతుంటారని వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, మెగాభిమానులను సేవా స్ఫూర్తిని నింపి నడిపించే దీపం చిరంజీవి అని కొనియాడారు. జనసేన నాయకులు ఆదాడ మోహనరావు, నాయకురాలు తుమ్మి లక్ష్మిరాజ్ మాట్లాడుతూ మెగాభిమానులు ఎప్పుడూ సేవల్లో ముందుంటారనీ, చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహిర్నిశలు పాటుపడతారని అన్నారు. మెగాభిమానులు స్వీట్లు పంచిపెట్టి, బాణాసంచా కాల్చి వేడుకల్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు, జనసేన నాయకులు తుమ్మి అప్పలరాజు దొర, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు డోలా రాజేంద్రప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), యువ నాయకులు బాబు, యాతపేట రవి, గాజులరేగ వాసు, కందివలస సురేష్, సూరిబాబు,అప్పన్న, రాజు, కులదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - రేగిడి : రేగిడి మండలం దేవుదళ గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార స్పెషల్ డ్రైవ్ ను ఎంపీడీవో గన్నవరపు కాశీ విశ్వనాధరావు పరిశీలించారు. నూతనంగా ఆధార్ నమోదులో ఐదేళ్లలోపు చిన్నారులకు కార్డుతో పాటు పుట్టిన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. బయోమెట్రిక్, ఆధార్కు ఫోన్ నెంబర్ లింక్ ప్రభుత్వ నిబంధన మేరకే వసూలు చేయాలని తెలిపారు. ఈయనతో పాటుపంచాయతీ కార్యదర్శి, సంకిలి డిజిటల్ అసిస్టెంట్ సూరిబాబు ఉన్నారు.

సంబర జాతరకు పటిష్ట భద్రత

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతిపురం మక్కువ మండలంలో గురువారం నాడు సాయంత్రం నాలుగు గంట లకు సంబర పోలా మాంబ జాతర సందర్భంగా ఎస్పి విద్యాసాగర్ నాయుడు డి.ఎస్.పి సుభాష్ సిఐ ధనంజయ గారు సంబర జాతర పోలీస్ బందోబస్తు ఏర్పాటుపై క్యూలైన్ విధానాలు నుంచిగుడి ప్రాంగణంలో పక్క క్యూలైన్ ఎలా ఉండాలి అని ఆదేశాలు పోలీసు భద్రత చేయాలని ఆలయ కార్య నిర్వహణ శాఖ అధికారి రాధాకృష్ణ చైర్మన్ పూడి దాల్లి నాయుడు ను ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

విశాలాంధ్ర - జామి : మండలంలోని అత్యంత రద్దీ ప్రాంతాలుగా ఉన్న జంక్షన్‌లలో ఆటో వలన ఎటువంటి ట్రాఫిక్ లేకుండా ఆటో డ్రైవర్లు సహకరించాలని ఎస్ఐ జి.వీరబాబు సూచించారు. గురువారం స్థానిక స్టేషన్‌లో ఆటో డ్రైవర్లుతో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో భాగంగా మండల కేంద్రమైన జామిలో ఆటోలు ఎక్కువగా ఉన్నందున క్రమ పద్ధతి విదానాన్ని అవలంబించాలన్నారు. రహదారిపై ఇష్టానుసారంగా ఆటోలను నిలవవద్దని సూచించారు. అలాగే అధికంగా ప్రయాణీకులకు తరలించవద్దని, డ్రైవర్‌ను లైసెన్సు, ఆటోలకు తగిన దృవ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రయాణీకుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో తగిన జాగ్రత్తలు తీసుకుని డ్రైవ్ చేయాలని సూచించారు. ఈసదస్సులో ఎఎస్ఐ నారాయణరావు, హెచ్‌సిలె ఎస్. ఈశ్వరరావు, మహేష్, పిసిలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం / పార్వతీపురం టౌన్ : ప్రజల ఆహారంలో తృణదాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే, భూసేకరణ, మ్యుటేషన్స్, జాతీయ రహదారుల ప్రోజెక్టులు మరియు వ్యవసాయ రంగానికి సంబంధించి రబీ కాలానికి ఇ-క్రాప్ బుకింగు, పి.ఎం .కిసాన్ ఇ-కెవైసీ నమోదు, బిందుసేద్యం, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, జగనన్న పాలవెల్లువ, వై.ఎస్.ఆర్.చేయూత, గృహ నిర్మాణం, అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సంధర్భంగా వాటి వినియోగం ప్రోత్సాహం మొదలైన పథకాలు అమలు, జిల్లాల వారీగా లక్ష్యాలను సమీక్షించారు. ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ భూ రికార్డులలో తప్పుగా నమోదైన వివరాలు వెంటనే సరిదిద్దాలని, భూ యజమానులకు అందిస్తున్న భూహక్కు పత్రాలలో పేరు, సర్వేనంబర్ల వివరాలు తప్పులు లేకుండా చూడాలన్నారు. భూ సేకరణ, జాతీయ రహదారుల పనులను రోజువారీగా అధికారులు సమీక్షించాలన్నారు. 25వ తేదీలోపుగా రబీ పంట ఇ-క్రాప్ బుకింగు పూర్తిచేయాలని, రైతులందరికీ ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం డబ్బులు అందించుటకు ఇ-కెవైసీ నమోదు చేయాలని తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2023 సంధర్భంగా ప్రజలకు చిరుదాన్యాల ఉపయోగాలు తెలియజేయాలని, వాటి వినియోగం పెంచే విధంగా ప్రోత్సహించా లన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు మృతదేహానికి ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్ తండ్రి శ్రీనివాసరావు మృతి చెందారు. విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యానిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ కీ.శే.చెక్కా శ్రీనివాసరావు పార్థవదేహానికి పూలమాలలు వేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలిపారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యానిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, ఐటీడీపీ నియోజక వర్గ కార్యదర్శి చెల్లయ్య, ఎస్.కోట పార్టీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, గొంప దుర్గా ప్రసాద్, పొట్నూరు వెంకట రత్నాజీ, విశాఖ టీడీపీ పార్లమెంట్ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, టీడీపీ సీనియర్ నాయకులు యలమంచిలి అక్కునాయుడు, అనిల్ కుమార్, సరిపల్లి రామకృష్ణ, సాయిరాం, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం

పసుపు కుంకాలు, మొక్కలు చెల్లించుకున్న భక్తులు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం వైభవంగా జరిగింది. గ్రామ దేవత తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటల నుండి అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకాలు సమర్పించుకోవడంతో పాటు చీర సారేలు సమర్పించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు అమ్మవారి తీర్థ మహోత్సవం పురస్కరించుకొని రంగవల్లుల పోటీలు కుండల పోటీలు సైకిలు స్పీడ్ పోటీలు స్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే బ్యాండు మేళాలు దప్పు వాయిద్యాలు నడుమ అమ్మవారి ప్రభను గ్రామ వీధుల్లో ప్రదర్శన గావించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన మహిళలు కోలాటాలు అందరిని ఆకట్టుకున్నాయి.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

విశాలాంధ్ర - రామభద్రపురం : ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ప్రజలతో రోడ్డు ప్రమాదాలపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ రోడ్డు దాటేటప్పుడు రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే టప్పుడు రోడ్డు పక్కన ఉన్న హెచ్చరిక బోర్డులను గమనిస్తూ వాహనాలను నడపాలని అన్నారు. అలాగే సంబంధించి అన్ని పత్రాలు కచ్చితంగా ఉండాలని ముఖ్యంగా వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ బీమా కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వాహనదారులు పాల్గొన్నారు.

పోస్టల్ బీమాపై అవగాహన

విశాలాంధ్ర - కురుపాం : స్థానిక మండల కేంద్రంలో గురువారం వారపు సంతలో పోస్టల్ సిబ్బంది వి.తిరుపతి రావు, రఘునాధ పండ జీవిత భీమాపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతు కొత్తగా పోస్ట్ ఆఫీస్ లో జీవిత బీమా పథకం పెట్టడం జరిగిందని పథకములో చేరాలనుకున్న వారు వారి యొక్క ఆధార కార్డ్ ,మొబైల్ ఫోన్ 396 రూపా యలు సమీపంలో గల పోస్ట్ ఆఫీస్ కు వెళ్లి కట్టి నట్లయితే ఆ వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు జీవిత బీమా పోస్టల్ డిపార్ట్మెంట్ కల్పి స్తుందని కావున ప్రతి ఒక్కరు కూడా జీవిత బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పవిత్ర, శ్రీను, మెల్విచర్ గౌరీ, గౌరిశంకర్, లక్ష్మణరావు, నరేష్, వెంకట రమణ, రాజేష్, రామారావు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో తెర్లాం జెడ్పీ హెచ్ స్కూల్‌ను గురువారం ఎంఈఓ జే.తిర్దాధరావు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ లో జరిగిన ప్రయెర్ ను, ఎన్ ఈ పి ఇంప్లిమెంటేషన్‌ను, మధ్యాహ్న భోజన పథకంను, మరిగుదొడ్లు ను పరిశీలించారు. బైజుస్ టాబ్స్ వినియోగం చేసుకునే విధానాన్ని, డిక్షనరీస్ వినియోగాన్ని పరిశీలించారు. విద్యార్థులు రోజు వారి స్కూల్‌కు వచ్చేటట్లు చూసు కోమని తగు సూచనలు చేశారు. టాయిలెట్స్ ను శుభ్రం గా వినియో గించు కోవాలని, బైజూస్ ట్యాబ్‌లను డిక్షనరీస్‌ను సరిగా వినియోగించుకోవాలని సూచనలు చేశారు.

తూనికలు.. కొలతలపై అవగాహన

విశాలాంధ్ర - కురుపాం : స్థానిక మండల కేంద్రంలో గురు వారం వారపు సంతలో గిరిజనులకు లీగల్ మెట్రోలజీ శాఖ ఇన్స్పెక్టర్లు కె.రత్నరాజు (పార్వతీపురం), ఎ.బలరామకృష్ణ (బొబ్బిలి), టి. శ్రీధర్ (పలాస) వారు తూనికలు కొలతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంతలో గిరిజనులు కొన్నటువంటి సరుకులను వారు తూకం వేసి చూపించి వస్తువు యొక్క నాణ్యత గూర్చి కూడా అవగాహన కల్పించారు. సంతలో ఉన్నటువంటి వ్యాపారస్తులు వద్ద ధర్మ కాటాలు, తూనిక రాళ్లు, వెయిటింగ్ మిషన్లను పరిశీలించి సీలు ఉందో లేదో చూసి సరుకులు నాణ్యత పరిశీలించి అనంతరం తూనికలు కొలతల్లో ఎవరైనా మోసాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు సూచించారు.

నూతన మెనూ పట్ల విద్యార్థులు హర్షం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సంక్రాంతి సెలవులు అనంతరం ధర్మవరం ఉన్నత పాఠ శాలలో నూతన మెనూ పట్ల విద్యార్థుల్లో హర్షం వ్యక్తం అయిందని హెచ్.ఎం బి.లక్ష్మి, ఉపాధ్యాయులు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాధారణ రోజులలో జగనన్న గోరుముద్దలో భాగంగా గురువారం నాడు పాఠశాలలో సాంబార్ బాత్, ఉడికించిన కోడిగుడ్డు మెనూ ప్రకారం వడ్డించేవారని చెప్పారు. కాగా సంక్రాంతి సెలవులు అనంతరం ప్రభుత్వం నూతన మెనూ సూచించిందని, దీని ప్రకారం సాంబార్ బాత్, నిమ్మకాయ పులిహోర, ఉడికించిన కోడిగుడ్డు, టమాట పచ్చడి వడ్డించమని ప్రభుత్వం ఆదేశించింది. నూతన మెనూ ప్రకారం వడ్డించిన "నిమ్మకాయ పులిహోర", "టమాట పచ్చడి", "ఉడికించిన కోడిగుడ్డు" తదితర ఆహార పదార్థాల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారని వివరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ మన బాధ్యత : కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : రోడ్డు ప్రమాదాలు నివారించడం ఒక సామాజిక బాధ్యతగా భావించి, ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్ జి. ఓ తరుపున జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతకు సంబంధించిన సామాగ్రిని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ సూర్య కుమారి గురువారం తన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేక్ హెూల్డర్సే కాకుండా ఎన్జీవోలు కూడా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రచారం చేయాలి సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా రోడ్డు భద్రత పై అవగాహన లేకపోవడం వలన జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు నివారణ చేసేందుకు ఎన్జీవోల్ని భాగస్వాములుగా చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం. దీపిక, జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి సుందర్, జిల్లా రోడ్డు భద్రత యన్ జి ఓ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, ఎన్జీవో సైలాడ హరిబాబు, శ్రీరాం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్య కవి వేమన

విశాలాంధ్ర - బొబ్బిలి : తన పద్యాల ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించి ప్రజా కవిగా పేరుగాంచిన యోగి వేమన తెలుగు ప్రజల కు చిరస్మరనియుడని నారాయనప్పవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెసి.రాజు అన్నారు. వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం పాఠశాలలో వేమన జయంతిని విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ప్రధానోపాధ్యాయులు జేసీ రాజు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1652 నుండి 1730 వరకు వేమన కాలమని ఆయన ప్రజా కవిగా ,సంఘ సంస్కర్తగా, అభ్యుదయ కవిగా ఖ్యాతి పొందారని అన్నారు. విశ్వ దాభి రామ వినుర వేమ అనే మాటను వినని తెలుగు వారు ఉండరని అన్నారు. ఆయన ఆశువుగా చెప్పిన పద్యాలు వేమన శతకంగా ప్రసిద్ధి పొందాయని అన్నారు వేమన పద్యాలు జీవిత సత్యాలు గాను, సంఘాన్ని సంస్కరించేవి గాను ఉంటాయన్నారు. పిల్లల నుండి పెద్దలవరకు వేమన పద్యాలను అనుకరిస్తారని అన్నారు. మానవుని సన్మార్గంలో నడిచేలా చేస్తాయని అన్నారు. విద్యార్థులు తప్పని సరిగా వేమన పద్యాలను నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాను, శ్రీనివాసరావు, మురళి, రామ చంద్ర రావు, మహేష్‌లు పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీ చుక్కమాంబ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని అరిగిపాలెం గ్రామ ఇలవేల్పుగా ఆరాధించే శ్రీ చుక్కమాంబ తీర్థ మహోత్సవం శుక్ర, శని, ఆదివారాల్లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటల నుండి ధూప దీప నైవేద్యాలతో, పసుపు, కుంకుమలతో అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. అలాగే మధ్యాహ్నం 2గంటల నుండి చిరతలు, తప్పిట గుళ్ళు,చిటికెలు భజనలతో తీర్థం అతి వైభవంగా ప్రారంభమవుతుంది. 20న శుక్రవారం మొదటిరోజున మధ్యాహ్నం మూడు గంటల నుండి హైదరాబాదు వారిచే "అందుల ఆర్కెస్ట్రా" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే అదే రోజు రాత్రి 9గంటల నుండి డాన్స్ బేబీ డాన్స్ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 21న శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి పలు గ్రామాల మహిళా గ్రూపులచే చిరతలు, తప్పెటగుళ్ళు, చిటికెల భజనలు ప్రదర్శనలు జరుగుతాయన్నారు. అదే రోజు మధ్యాహ్నం 3గంటల నుండి జిల్లా స్థాయి "వాలీబాల్" పోటీలు నిర్వహించబడునన్నారు.

జనసేన కాదు వైసీపీయే

విశాలాంధ్ర - భోగాపురం : జనసేన పార్టీలో చేరిన భోగాపురం పంచాయతీ కొల్లిపేట గ్రామస్తులు తిరిగి వైసీపీ గూటికి చేరారు. కొల్లి పేట గ్రామంలో జనసేన నిర్వహించిన సభలో మేమంతా జనసేనలో చేరినట్టు వచ్చిన వార్తల్లో నిజం లేదని, గ్రామంలో సభ నిర్వహిస్తున్నప్పుడు అతిధి మర్యాద కోసం వచ్చిన వారిని గౌరవించామని అంతే తప్ప మేము ఏ పార్టీలోకి వెళ్లలేదని వారు తెలిపారు. మేమెప్పుడూ వైసిపి కార్యకర్తల మేనని, ఇంకా చెప్పాలంటే మేము పూర్వం నుండి కొమ్మూరు అప్పుడు దొర వంశస్తుల అనుచరులమని, వారు ఏ పార్టీలో ఉంటే మేము ఆ పార్టీలోనే ఉంటామని ఈ విషయం ఎక్కడ చెప్పమన్న నిర్భయంగా చెబుతామని, భోగాపురం వైసిపి నాయకులు, కొమ్మూరు సుభూషణరావు, పడాల భాను ప్రకాష్, ఆళ్ల ఉదయ్ బాబు సమక్షంలో ఈ విషయం తెలియజేశారు. వైసిపి పార్టీ కార్యకర్తలమే అయినా మా గ్రామానికి అన్యాయం జరిగిందని, గ్రామంనుంచి ఇల్లు లేని 250 మంది గ్రామస్తులు జగనన్న ఇల్లు కోసం దరఖాస్తు చేయగా అందులో ముగ్గురికే జగనన్న ఇల్లు వచ్చాయని, గ్రామంలో చాలామంది పూరి గుడిసెల్లో మగ్గుతున్నారని, గ్రామంలో కార్యక్రమాలు నిర్వహణకు రచ్చబండ కూడా లేదని, గడపగడప కార్యక్రమం మా గ్రామంలో నిర్వహించనేలేదని దీనిపట్ల గ్రామస్తులు అందరమూ మనస్థాపాన్ని గురయ్యామని తెలియజేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును జడ్పిటిసి ప్రతినిధి పడాల భాను ప్రకాష్ తో మర్యాదపూర్వకంగా కలిసారు. తాము ఏ పార్టీలోకి చేరలేదని, మీరు చేరినట్లు భావిస్తే మరల వైసిపి లోకి చేరినట్లు భావించాలని జెడ్పి చైర్మన్ తో తెలిపినట్లు వారు తెలిపారు.

సర్వమంగళాదేవి పీఠంను దర్శించిన తానా మాజీ ప్రెసిడెంట్ సతీష్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక శ్రీ సర్వ మంగళా దేవి పీఠాన్ని తానా తెలుగు అసోసియేషన్ నార్త్ అమెరికా మాజీ ప్రెసిడెంట్ సతీష్ వేమన గురువారం సందర్శించారు. సర్వ మంగళాదేవి వ్యవస్థాపకులు మురపాక.కాళిదాస్ యాజి దుర్గ గుడివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఈరోజు అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మళ్లీ అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన మాటల్లో చెప్పారు. అనంతరం మురపాక కాళిదాసు యాజిని దుస్సాలువతో సన్మానించి ఆశీర్వచనం తీసుకున్నారు. దీనిలో భాగంగా 2014 నుండి ఎందరో రాజకీయ ప్రముఖులు వచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హెూమాలు, నిర్వహించి ఎన్నో కార్యాలు సిద్ధించాయని, తద్వారా ఉన్నతమైన స్థానాల్లో ఈరోజు ఉన్నారని యాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వేద పండితులు పాల్గొన్నారు.

అడ్డూరు వలస గిరిజన గ్రామంలో ఘనంగా పిల్లి పండగ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని అడ్డూరు వలస గిరిజన గ్రామంలో గురువారం ఘనంగా పిల్లి పండగను జరుపుకున్నారు. పూర్వ కాలం నుంచి వస్తున్న సాంప్రదాయ ప్రకారం ప్రతి ఏడాది సంక్రాంతి తర్వాత పిల్లి పండగను గిరిజన సాంప్రదాయాలతో కుటుంబీకులు, బంధు వులు కలిసి నిర్వహించుకుంటారు. గిరిజనలు అడ్డూరు వలస గ్రామ శివారులో గల కొండ ప్రాంతమునకు చమర పిల్లి ని వేటాడేందుకు వెళ్తారు. చమర పిల్లి దొరికేంత వరకు కొండ ప్రాంతంలో ఉంటారు. చమర పిల్లి దొరికిన తర్వాత గ్రామంలోకి దానిని తెచ్చి అందంగా అలంకరిస్తారు. అలంకరించిన అనంతరం గ్రామంలో అంతా తిప్పి ఊరేగిస్తారు. ఆ సమయంలో పెద్దలు, చిన్నలు, మహిళలు అని తేడా లేకుండా దప్పులు, డోలక్కలతో రంగులు పూసుకుంటూ వాయిద్యాలతో ఆటపాటలతో సాంప్రదాయ గిరిజన నృత్యాలు చేసి సంతోషంగా పండగను జరుపుకుంటారు.

ప్రభుత్వ రంగాన్ని కాపాడండి ..ఎల్ఐసీని బలోపేతం చేయండి

విశాలాంధ్ర - గరివిడి : జీవిత బీమా వ్యాపార జాతీయీకరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో ఉద్యోగుల డిమాండ్ చేస్తూ తమ నిరసన తెలిపారు. ఎల్ఐసి ఉద్యోగులకు చాలా ముఖ్యమైన రోజు. 1956లో ఇదే రోజున అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి, సి.డి దేశ్‌ముఖ్ జీవిత బీమా (అత్యవసర నిబంధనలు) ఆర్డినెన్స్ 1956 జారీ చేసి దేశంలో జీవిత బీమా రంగంలో ఉన్న 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ అన్నింటిని జాతీయం చేశారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు పాలసీదారులు కష్టపడి సంపాదించిన పొదుపు మొత్తాన్ని దోచుకోవడంలో మునిగిపోయారు. అందుకే జాతీయకరణ జరిగింది. 1 సెప్టెంబర్ 1956న ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ఈ సందర్భంగా విజయనగరం ఆఫీస్ ఆదేశాల మేరకు విరామ సమయంలో ఉద్యోగులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లాస్ 1, 2 తరగతుల ఆఫీసర్లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యునియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస ప్రసంగించారు. "ప్రజల డబ్బు ప్రజల కోసం" అనే నినాదంతో జీవిత బీమా వ్యాపార జాతీయీకరణ చేయాలనే డిమాండ్ స్వాతంత్రోద్యమ సమయంలో అంతర్భాగంగా ఉంది. ఎల్ఐసి దశాబ్దాలుగా, స్థిరంగా మరియు అద్భుతంగా తన లక్ష్యాలను నెరవేరుస్తోందన్నారు. ప్రభుత్వ సామాజిక బాధ్యతలను నెరవేర్చడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నది. ఆర్థిక వ్యవస్థ నుండి ఎల్ఐసి విడదీయరానిదిగా మారింది. ఎల్ఐసీ పనితీరు అద్భుతం. 1956లో రూ. 5 కోట్ల ప్రారంభ మూలధనంతో ప్రారంభమైన ఎల్ఐసీ ఇప్పుడు రూ.42, 30, 617 కోట్లు ఆస్తులు, రూ. 37, 35, 760 కోట్లు లైఫ్ ఫండ్ కలిగియుందని తెలిపారు. ఎల్ఐసి పెన్షన్, గ్రూప్ సూపర్‌యాన్యుయేషన్ వ్యాపారంలో అద్భుతమైన ప్రగతి కనబరుస్తున్నది. 2021-22 సంవత్సరంలో ఎల్ఐసి న్యూ బిజినెస్ ప్రీమియం ఆదాయం రూ.1, 43, 938 కోట్లు వసూలు చేయడం ద్వారా వరుసగా మూడేళ్లపాటు ఒక ట్రిలియన్ మార్కును దాటిందన్నారు.

కానిస్టేబుళ్ళ ప్రాధమిక వ్రాత పరీక్షకు పటిష్ట భద్రత : ఎస్పీ దీపిక

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెన్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు (ఎ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి.) ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు ఈ నెల 22న నిర్వహిస్తున్న ప్రాధమిక వ్రాత పరీక్షకు అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు గురువారం ఓ ప్రకటనలో జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. ఈ వ్రాత పరీక్షను జిల్లాలో 43 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తామన్నారు. విజయనగరం పట్టణంలో 28, బొబ్బిలిలో 13, రాజాంలో 2 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సంబంధిత పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి, స్ట్రాంగ్ రూంలు, భద్రత, సిసి కెమెరాల పనితీరును పర్యవేక్షించారన్నారు. అభ్యర్థులను పరీక్షించిన అనంతరం ఉదయం 9గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని, 10గంటల తరువాత ఎవ్వరినీ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమని జిల్లా ఎస్పీ స్పష్టం చేసారు. అంతే కాకుండా, అభ్యర్థులు తమ వెంట తెచ్చుకొనే విలువైన సామాన్లును వారే సొంతంగా భద్రపర్చుకోవాలన్నారు. హాల్ టిక్కెట్స్లో సూచించిన నియమ, నిబంధనలు అభ్యర్థులు కుణ్ణంగా చదువుకొని, వాటిని పాటించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్లు, బ్లూటూత్, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ను అనుమతించమన్నారు. అభ్యర్థులకు జిల పరీక్షా కేంద్రాల దగ్గరు 144 సి.ఆర్.పి.సి.అమలులో ఉంటున్నందున, ఎవ్వరూ గుంపులుగా ఉండకూడదన్నారు. అంతేకాకుండా, పరీక్షా కేంద్రాలకు దగ్గరలో ఉండే జెరాక్స్ షాపులను మూసి వేయిస్తామన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కొరకు వారికి దిశా నిర్దేశం చేసేందుకు రైల్వే స్టేషను, బస్సు స్టేషనులో ప్రత్యేకంగా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేస్తామన్నారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 9 రూట్స్ విభజించి, ఒక్కొక్క పోలీసు అధికారిని బాధ్యులు నియమించామన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా ప్లైయింగ్ స్క్వాడ్లను కూడా నియమించామన్నారు. జె.ఎన్.టి.యూ. పరీక్షా కేంద్రానికి వెళ్ళేందుకు వాహనాల సౌకర్యం పోలీసుశాఖ ప్రత్యేకంగా రెండు వాహనాలను ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ వాహనాలు అభ్యర్థులు జె.ఎన్.టి.యు. జంక్షన్ నుండి పరీక్షా కేంద్రం వరకు తీసుకొని వెళ్ళేందుకు, తిరిగి జె.ఎన్.టి.యు.జంక్షను చేర్చేందుకు వినియోగిస్తామని, అభ్యర్థులు ఈ ఉచిత రవాణ సౌకర్యం సద్వినియోగం చేసుకోవచ్చునని జిల్లా ఎస్పీ దీపిక తెలిపారు.

భారతీయ తత్వవేత్త వేమన : డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : యోగివేమన తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త మరియు కవి అని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. గురువారం నగరంలోని పదవ డివిజన్ పరిధిలో నారాయణం ధర్మచలమయ్య మున్సిపల్ పార్కులో రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం 200 మంది నిరుపేదలకు రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగివేమన కవితలు సరళమైన భాషలో ఉంటాయన్నారు. వేమన పద్యాలు తెలుగు సాహిత్య వనంలో విరబూసిన రత్నాల హారాలు అని అన్నారు. పండిత లోకానికే పరిమితమైన వేదాంతాన్ని అతి సామాన్య మానవునికి కూడా అందుబాటులో ఉండేటట్టు స్వచ్ఛమైన తేనె లాంటి తేట తెలుగు పద్యాలలో వివరించిన మహానుభావుడు యోగివేమన అని అన్నారు. తన భావాలను సూటిగాను, స్పష్టంగాను తన పద్యాల ద్వారా మృదు మధురమైన భాషలో చెప్పిన యోగి పుంగవుడు వేమన అని కొనియాడారు. యోగి వేమన జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం, ప్రజాహిత సేవ కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా అభినందనీయం అని అన్నారు. యోగివేమన జీవితాన్ని, వేమన పద్యాలలో ఉండే నీతిని భావితరాలకు తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్న రెడ్డి సంక్షేమ సేవా సంఘం కృషి ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. డాక్టర్ ఎ గోపాల్ రావు మాట్లాడుతూ యోగివేమన కవితా ప్రాసస్యాన్ని వివరించారు. రెడ్డి సంక్షేమ సేవా సంఘం ప్రతినిధి నాయని మహేష్ రెడ్డి మాట్లాడుతూ యోగివేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి సంవత్సరం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో యోగివేమన జయంతి రోజున పలు ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతూ ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ఉచితరితన సత్కరించారు. ఈ కార్యక్రమంలో పదవ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి నాయని పద్మ. రెడ్డి సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు తోటన్న రెడ్డి, దారపు శ్రీనివాసరెడ్డి, బాల బ్రహ్మ రెడ్డి, భవిరెడ్డి శివారెడ్డి, సరగడ సూరిబాబు రెడ్డి తదితరులున్నారు.

26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం

- ముద్రించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవు
- కలెక్టర్ సూర్యకుమారి హెచ్చరిక

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాలో జనవరి 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. పర్యావరణ హానికర ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు అన్ని విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.75, 522లలో పేర్కొన్న నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, అమలుచేయాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి జనవరి 26 నుంచి జిల్లాలో ఎక్కడా కూడా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల స్థానంలో పర్యావరణ హితమైన క్లాత్ బ్యానర్లను వినియోగించుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేసినా, విక్రయించినా జరిమానాలు విధించాలని చెప్పారు. మొదటి తప్పుగా రూ.50 వేలు, రెండో సారి తప్పు చేస్తే రూ.లక్ష జరిమానాతో పాటు సంబంధిత పరిశ్రమ లేదా షాప్‌ను సీజ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపాలిటీల పరిధిలో మరింత పర్యవేక్షణ అవసరమన్నారు. గురువారం జరిగిన సమా వేశంలో వాయు కాలుష్యం లేకుండా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు రూపొందించిన విధివిధానాలను తప్పక పాటించాలని పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే పొగ ద్వారా గాలి నాణ్యతను పరిశీలించాలని, వాయు కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ఆరోగ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమావేశంలో కాలుష్య నియంత్రణ విభాగం ఈఈ సుదర్శన్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ పాపారావు, మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఆర్డీవో ఆదినారాయణ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-రామభద్రపురం :ఈనెల 21 22 తేదీలలో శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయని ఆ పోటీలలో పాల్గొనేందుకు రామభద్రపురం హైస్కూల్ కు చెందిన ఆరుగురు విద్యార్థులు పాల్గొంటున్నారని హైస్కూల్ హెడ్మాస్టర్ కర్రీ కామేశ్వరరావు డ్రిల్ మాస్టర్ కొల్లి తవిటినాయుడు గురువారం స్థానిక జెడ్పీ హైస్కూల్లో తెలిపారు. ఈ ఆరుగురు మంచి ప్రతిభను కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంబంగిని కలిసిన జేసిఎస్ పట్టణ ఇన్చార్జి రేజేటి

విశాలాంధ్ర-బొబ్బిలి: జెసిఎస్ పట్టణ ఇంచార్జ్ గా నియమితులైన రేజేటి ఈశ్వరరావు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రముఖ కవి యోగి వేమన జయంతి సందర్భంగా జెడ్పీ ఛైర్మన్ కార్యాలయంలో వేమన చిత్రపటానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో అశోక్, పలాస వైసీపీ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు (పులి రాజు), మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ ఎస్ వి రమణ రాజు (పెద్దబాబు), డిప్యూటీ సీఈవో రాజకుమార్, డిపిఓ నిర్మల దేవి,జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో యోగి వేమన జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ ఇతర అధికారులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు ఎన్నో ఆధునిక పరిశోధనలకు ఆధారం కావటం శ్లాఘనీయమని అన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వేమన పద్యాలను పఠించి ఆహుతులను అలరించారు.

విజేతలకు బహుమతులు

వేమన జయంతిని పురస్కరించుకొని విద్యాశాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్య పఠన పోటీల్లో సీనియర్స్ విభాగంలో గంట్యాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న వి. నవ్యశ్రీ ప్రథమ స్థానం, విజయనగరంలోని జీఎంఆర్ ఎస్.కె.టి. హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న జి. ప్రసాదు ద్వితీయ స్థానం, డెంకాడ నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 9వ చదువుతున్న కె.వి.ఎం. చైతన్య తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే జూనియర్స్ విభాగంలో కొత్తవలస మండలం చినరేవుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న సీహెచ్. చరణ్య, కె. హిందు కుమార్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో, డెంకాడ నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న ఆర్. జోహన్ అనే విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి కలెక్టర్, జ్ఞాపికలు అందజేశారు.వేడుకల్లో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నేరెళ్ల పైడిమాంబ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి గ్రామ ఇలవేల్పు దేవతైన నేరెళ్ల పైడిమాంబ తీర్థ మహోత్సవం బుధవారం గ్రామపెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి వేద మంత్రాలతో అమ్మవారికి పూజలు నిర్వహించగా, భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు అనంతరం తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దలు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పనులు వేగవంతం చేయాలి : ఎంపీపీ సురేష్ ముఖర్జీ

విశాలాంధ్ర-వంగర: రైతు ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ అన్నారు గురువారం ఆయన భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు కాంట్రాక్టుకు ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో నాణ్యతతో పాటు నిర్లక్ష్యంగా చేపట్టవద్దని తొందరగా పనులను పూర్తి చేయించాలని ఆయన అన్నారు ఈ భవన నిర్మాణ పనులను ఎంత వేగం పూర్తి చేస్తే రైతుల కు కావలసిన సరుకులు నిల్వ చేయడానికి ఉపయోగపడుతుందని అందువలన భవన నిర్మాణం వేగవంతము చేయాలని ఆయన అన్నారు.

శ్రీ బంగారమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, వెంకటరమణపేట గ్రామంలో గల శ్రీ బంగారమ్మతల్లి దేవాలయాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు దంపతులు గురువారం సందర్శించి ప్రత్యేక పూజలుచేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట అట్లూరి శ్రీవెంకటరావు కుటుంబ సభ్యులు, స్థానిక సర్పంచ్ మంచిన రామకోటి, ఎం.పి.టి.సి రాపర్తి రామచంద్రరావు, పిఎసిఎస్ చైర్మన్ రాపర్తి వెంకటరమణ, నాయకులు వై.సత్యనారాయణ, ఎస్.సత్యవతి పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపులు తనిఖీ

విశాలాంధ్ర-భోగాపురం : ప్రభుత్వ ఆదేశాలమేరకు జనవరి 19 నుండి జనవరి 24వరకు మొబైల్ ఆధార్ కేంద్రాలను స్థానిక పాఠశాలలు, గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తామని ఎంపిడిఒ బంగారయ్య తెలిపారు. భోగాపురం మండలంలో ఎ.రావివలస, పోలిపల్లి, భోగాపురం-1 సవరవిల్లి సచివాలయాలలో ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. అయితే ఈ నాలుగు కేంద్రాలలో రెండు కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయి. వాటికి టూర్ షెడ్యూల్ వేసి, మన మండలంలో ఆధార్ అప్డేషన్ చేయిస్తూ ఉన్నాము. అందులో భాగంగానే గురువారం రామచంద్రపేట సచివాలయంలో ఆధార్ అప్ డేషన్ కేంద్రానికి తనిఖీ చేశామని అయన తెలిపారు.

అర్హులకు ఇళ్ళ కేటాయింపులో వైసీపీ ఘోర విఫలం

- సీపీఐ పోరుబాటలో భాగంగా ఈ నెల 17 నుండి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ
- ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ధర్నాలు, ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్ర స్థాయి మహాధర్నా

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వ ఖర్చులతో ఇళ్ళను నిర్మాణం చేసి ఇంటి పట్టాతో పాటు అన్ని రకాల కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు తాగు నీరు అందేవిధంగా పూర్తి చేసి జగనన్న కోలనీలు ప్రజలకి అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టి తద్వారా అధికారంలోకి వచ్చాక రోజుకో మాట, పూటకో మాట మార్చి ప్రజలను ఏమారుస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు లు ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం డి.ఎన్.ఆర్ అమర్ భవన్‌లో సిపిఐ ఆధ్వ ర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ముందుగా గోడపత్రికలను విడుదల చేసి అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా, అందరికీ ఇళ్ళు అన్న నినాదంతో 2019 జూలై 1న రాష్ట్రంలో 9024 జగనన్న కాలనీలు, నాలుగేళ్లలో 27 లక్షల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, మొదటి విడత 2019 ఆగస్టు 26 నాటికి 15,03,810 ఇళ్ళు పూర్తిచేయడంలో ఘోరంగా విఫలమయ్యింది. రాష్ట్రం లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు మంజూరు చేసినప్పటికీ, కాలనీలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరల పెరుగుదల ప్రభావంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకోలేని స్థితిలో ఉంటే 'లబ్ధిదారులు తక్షణం ఇంటి నిర్మాణం చేపట్టకపోతే రద్దు చేస్తాం' అంటూ వాలంటీర్లతో బెదిరింపులకు పాల్పడటంతో లబ్ధిదారులు అయోమయ పరిస్థితిల్లో కొట్టుమిట్టాడు తున్నారన్నారు. కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు ఇళ్ళు కట్టిస్తామంటూ లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసి ఉడాయించిన ఘటనలు కూడా కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ఇళ్ళు రద్దుచేస్తారన్న భయంతో కొందరు 3 నుండి 10 రూపాయల వడ్డీలకు అప్పు లు తెచ్చి, అవి తీర్చలేక అప్పులపాల వుతున్నా రన్నారు. మంజూరైన ఇంటి స్థలాన్ని, ఇళ్ళను అమ్ముకుంటున్న ఘటనలు జరుగుతున్నాయన్నారు. నిరుపేదలకు సొంతింటి కళ కళగానే మిగిలిపోతుందన్నారు. 2019 మే 30న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడే నాటికి 3,13,832 టిడ్కో ఇళ్ళు నిర్మాణంలో ఉండగా, 90% పైగా పూర్తి అయినవి 81,040 కాగా, 75% పైగా పూర్తి అయినవి 71,488, 25% పైగా పూర్తయినవి. 38,416, 25% పూర్తయినవి 1,22,888 ఇళ్ళు ఉన్నాయి. ప్రభుత్వం మారడంతో 51,616 లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ళు పూర్తిగా రద్దు చేయడంతో పాటు, టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ళను ఇవ్వకుండా, కాలయాపన చేయడం వల్ల కంపచెట్లు. పెరిగి, శిథిలావస్థకు చేరుకున్నాయి. సిపిఐ చేపట్టిన పోరాటాలకు స్పందించి 2022 డిసెంబర్ 23 నాటికి 46 వేల మంది లబ్ధిదారులకు టిట్కో ఇండ్లను స్వాధీనం చేశారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జగనన్న కాలనీ ఇంటి నిర్మాణ వ్యయాన్ని 1.80 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని, ఇళ్ళ స్థలాల కేటాయింపులో పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇంటిస్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ... సిపిఐ 2023 జనవరి 17 నుండి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ, అధికారులకు విజ్ఞప్తులు, జిల్లా వ్యాప్తంగా అన్ని ముఖ్య కేంద్రాలలో సదస్సులు, ఫిబ్రవరి 6న జిల్లా కలెక్టరు కార్యాలయాల వద్ద ధర్నాలు, ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్ర స్థాయి మహాధర్నా జరుగుతుంది. ప్రజానీకం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వలంటీర్లతో ఎంపీపీ ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం రామవరం గ్రామంలో ఎంపీపీ హైమావతి జిల్లా ఎస్సీ సెల్అధ్యక్షులు జైహింద్ కుమార్ ఆధ్వర్యంలో గృహసారథలు వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి జగన్ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమన్నారు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు తీరు ప్రభుత్వ విధివిధానాలు గురించి గృహశారదలకు వాలంటీర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ ఉప సర్పంచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర-రేగిడి: విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఎంఈఓ ఎం వరప్రసాదరావుసూచించారు. రేగిడి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజన పథకం పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు మంచి ఆహారంతో పాటు తాగునీరు అందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రేట్ల ప్రకారమేవిద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జన సైనికులు

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండల పరిధిలో గల కే కొత్తవలస గ్రామానికి చెందిన బోను పాపయమ్మ అప్పయ్య దంపతులు నివసిస్తున్న పూరి గుడిసె ఇటీవల అగ్ని ప్రమాదంలో విలువైన పేపర్లు సుమారు రూ.25వేల నగదు కాలి బూడిదయ్యాయి. జనసేన మండల పార్టీ అధ్యక్షులు చప్ప అప్పారావు, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్, కార్యనిర్వాహన కమిటీ అధ్యక్షులు ఎమ్ దుర్గాప్రసాద్, పల్లి సత్యనారాయణ, కిక్కర భాస్కరరావు, సింహాద్రి, ప్రవీణ్ కుమార్ కలిసి గురువారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పి 10 కేజీలు బియ్యం 5000 రూపాయలు నగదును అందజేసి అనంతరం సచివాలయానికి వెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారాన్ని బాధితులకు అందజేయాలని సచివాల సిబ్బందికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

వేమన గొప్ప సంఘ సంస్కర్త : ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: పామరులకు అర్థమయ్యే రీతిలో పద్యాలను రచించిన గొప్ప సంఘసంస్కర్త యోగివేమనని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అన్నారు. వేమన ఒక ప్రజాకవి, సంఘ సంస్కర్త అని, ఆయన పద్యాలను వినని వారు, తెలియని వారుండరు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ఎస్పీ అన్నారు. యోగివేమన జయంతి సందర్భంగా వేమన చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మానవుని హీనస్థితికి కారణమైన వ్యవస్థలపై, మూఢనమ్మకాలపైన పోరాడే క్రమంలో, సర్వ మానవత సమానత్వానికి తన పద్యాల్లో చక్కని పదాలను నిగుణీకృతం చేసారన్నారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఎస్బీ సిఐ జి.రాంబాబు, డిసిఆర్బీ సిఐ జె.మురళి, రూరల్ సిఐ టివి తిరుపతిరావు, డిపిఓ ఎఓ వెంకటరమణ తదితరులు పాల్గొని వేమనకు ఘన నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో వైసీపీ స్థాయి సమావేశం



విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రంలో గల సినిమా హాల్ ఆవరణలో వైసీపీ మండల స్థాయి సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మండల పరిధిలో గల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులతో కలిసి మండలస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో బొబ్బిలి నియోజకవర్గ పరిశీలకులు కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ నర్సిపల్లి ఉమాలక్ష్మి, జడ్పిటిసి గర్భాపు లూర్తు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం : టీడీపీ

విశాలాంధ్ర-సాలూరు రూరల్: గిరిశిఖర గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికలలో టీడీపీకి తమ మద్దతు తెలుపుతామంటూ పాచిపెంట మండలానికి చెందిన గిరిశిఖర గ్రామాల యువత కొంతమంది గురువారం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి ని కలసి మద్దతు ప్రకటించారని సంధ్యారాణి తెలిపారు. పాచిపెంట మండలం గిరిశిఖర పంచాయతీలైన మూటకూడు,గరిసగుడ్డి,శతాభి,కేరంగి గ్రామాల గిరిజన యువత సంధ్యారాణి ని కలసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.గత ఎన్నికలలో వైసీపీ కి ఓటు వేసి గిరిజనులంతా తీవ్రంగా నష్టపోయారని వారంతా తమ గోడు వెళ్లగక్కారన్నారు.గిరిజనులకు విద్యా,వైద్యం అందించడంలో పాలక ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని,దాదాపు నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధి,సంక్షేమానికి గిరిశిఖర గ్రామాలు దూరమయ్యాయని వారంతా వాపోయారన్నారు. సంధ్యారాణిని కలిసి మద్దతు ప్రకటించిన వారిలో డోనేరు.ఆనంద్,ముఖి అమ్మన్న, పోయి, అప్పారావు, శెఖి వెంకట్రావ్,దమ్మి సోమయ్య,జన్ని సాయి,పండు,సీతయ్య,వెంకీ,రాజు అనే గిరిశిఖర యువతతో పాటు నాయకులు సాలూరు మండలపార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్, పాచిపెంట మండల క్లస్టర్ ఇంఛార్జి ముఖి. సూర్యనారాయణ,ప్రధాన కార్యదర్శి గూడెపు.యుగంధర్,యస్టీ సెల్ అధ్యక్షుడు కోట.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు......

బుడ్డిపేటలో గడప గడపకు కార్యక్రమం



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదబోగిలి మేజర్ పంచాయతీలో సచివాలయం-2లోని బుడ్డిపేట గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 'గడప గడపకు మనప్రభుత్వ" కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కు ఎంపీటీసీ బురిడి కుసుమ సూర్యనారాయణ, గౌరీ కిరణ్, ఉప సర్పంచ్ అరవింద్, సచివాలయం కన్వీనర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు ఎమ్మెల్యే వెళ్లి ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకొని,వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గూర్చి ఆరాతీశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములునాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జి,మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, సర్పంచ్ గరికయ్య, ఎంపీటీసీ గౌరీకిరణ్ కుమార్, ఉపసర్పంచ్ అరవింద్, సహకార సంఘం అధ్యక్షుడు కూర్మారావు ఎంపిడిఓ ప్రసాద్, మండల అధికారులు, నాయకులు పోలఈశ్వరనారాయణ,అంబటి కృష్ణం నాయుడు, నడిమింటిరామకృష్ణ, తెంటు వెంకటఅప్పల నాయుడు, సర్పంచ్‌లు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కిషోర బాలికల్లో రక్తహీనత నివారణ దిశగా చర్యలు చేపట్టాలి



విశాలాంధ్ర-బెలగాం: కిషోర బాలికల్లో రక్తహీనత నివారణ దిశగా తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునై జేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు రక్తహీనత, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన హిమోగ్లోబిన్ రక్త పరీక్షలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను మ్రింగించారు. 10 నుండి 19 సం॥ వయసు గల కిశోర్ బాలికల ఆరోగ్య పర్యవేక్షణ దృష్ట్యా వైద్య ఆరోగ్యశాఖ కొత్తగా ప్రవేశ పెట్టిన యాప్ లో ఈ పరీక్షల వివరాలు నమోదుచేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. రక్తహీనతను గుర్తించిన కొందరు విద్యార్థులకు అందుకు గల కారణాలను వివరించి తగు జాగ్రత్తలు సూచించారు. సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, బరువు తగ్గకుండా చూసుకోవాలని ఏవైనా అనారోగ్య లక్షణాలుంటే వెంటనే వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పివి ప్రసాద్, పి. పార్వతి, సూపర్ వైజర్లు పుష్ప, జయగౌడ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సబ్ కలెక్టర్



విశాలాంధ్ర-భామిని: సబ్ కలెక్టర్ నూరుల్ కౌర్ తన మానవత్వం చాటుకున్నారు. ప్రమాదానికి గురైన బాధితులకు ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యానికి సహకరించారు సబ్ కలెక్టర్. వివరాలోకి వెళ్తే... భామిని మండలంలో గ్రామ సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు, నులకజోడు రీసర్వే లపై తనిఖీ నిమిత్తం గురువారం పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి వస్తుండగా సతివాడ సమీపంలో రెండు బైక్ లు ఢీ కొన్న ఘటనలో గాయపడిన సతివాడ గ్రామానికి చెందిన పోతల బాలకృష్ణ, నులక జోడు గ్రామానికి చెందిన లోపింటి హరి లు గాయాలు పాలై అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించిన ఆయన తమ వాహనంలో కొత్తూరు ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, భూ రీసర్వే పరిశీలన కు వెళ్ళారు. సబ్ కలెక్టర్ సహాయాన్ని పలువురు అభినందించారు.

సామాజిక చైతన్యానికి వేమన స్ఫూర్తి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: వేమన సామాజిక చైతన్యానికి స్ఫూర్తి అని, వారి పద్యాలు సమాజంలో చైతన్యం తీసుకువచ్చాయని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో యోగి వేమన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతిప్రజలన చేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వేమన పద్యాలు లోక నీతులని, సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణమని తెలిపారు. వేమన స్పృశించని అంశం లేదని, సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల్లోంచి చూసి వాటి వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించారని తెలిపారు. సామాజిక, కుటుంబ వ్యవస్థలలోని లోటుపాట్లు, సామాజిక అస్తవ్యస్తత, సామాజిక జీవనంలోని ప్రతి అంశం మీద వేమన పద్యాలు చెప్పారని వారు చెప్పిన పద్యాలలోని సారాన్ని గ్రహించి సామాజిక మార్పులు తీసుకురావాలన్నారు. ఆంగ్ల, ఐరోపా భాషలన్నింటిలోకి, అన్ని ద్రావిడ భాష లలోకి వేమన పద్యా లు అను వదింప బడ్డాయని, వేమనకు లభించిన ఈ గౌరవం మరే తెలుగు కవికి లభించలేదన్నారు. ఐక్య రాజ్య సమితి-యునెస్కో విభాగం వారు మేటి ప్రపంచ భాషా కవుల్లో ఒకరిగా వేమనను ఎన్నుకొని ఆ రచనలను పలు భాషలలోకి అనువదింపజేయటం వారి గొప్పదనానికి నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్,రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పరిపాలనాధికారి ఆర్.ఉమామహేశ్వరరావు, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస, విజయనగరం టిడిపి నియోజకవర్గాల పరిశీలకులుగా జగదీశ్వరరావు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పలాస,విజయనగరం నియోజకవర్గం టీడీపీ పరిశీలకులుగా ద్వారపు రెడ్డి జగదీశ్వరరావుని ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేస్తూ జగదీష్ ను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు అభినందించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన పలాస, విజయనగరం నియోజవర్గాల్లో పార్టీని బలోపేతం చేస్తూ ఆయా నియోజకవర్గాల్లో నాయకులు కార్యకర్తలు, అభిమానులను సమన్వయం చేసుకుంటూ టీడీపీ విజయానికి కృషి చేస్తానన్నారు. జగదీష్ ను పలాస విజయనగరం నియోజవర్గాల టీడీపీ పరిశీలకులుగా నియమించినందుకు పార్వతీపురం నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

19 కేంద్రాల్లో పోలీస్ రిక్రూట్మెంట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 22 ఆదివారం ఉదయం పది గంటల నుండి ఒంటి గంట వరకు నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు భద్రతా పరమైన అంశాలపై ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మన్యం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్, ఓవరాల్ ఇంచార్జి, నోడల్ ఆఫీసర్స్, జిల్లా పోలీస్ సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్మెంట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు నిబందనల ప్రకారం పూర్తి చేస్తున్నామని, ఎలాంటి అనివార్య సంఘటనలకు తావులేకుండా గట్టి భద్రతా చర్యలను చేపడతామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష వ్రాయు అభ్యర్థులందరూ నియమ నిబంధనలను పాటిస్తూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, క్రమశిక్షణ పాటిస్తూ పరీక్షలను రాయవల్సినదిగా ఆకాంక్షించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పరీక్ష రాసే అభ్యర్థులు 4,822 మంది ఉండగా 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 17, సీతానగరంలో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు జరిగిందన్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం వారు ధృవీకరించిన ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్సు, ఓటర్ కార్డ్, పాసుపోర్ట్, పాన్ కార్డ్ మొదలగు వాటిలో ఏదైనా ఒకటి తీసుకొని రావలన్నారు. పరీక్ష 22వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభం జరుగుతుంది. కావున అభ్యర్థులను 9 గంటల నుండి పరీక్షా కేంద్రానికి అనుమతించబడునన్నారు.ఉదయం 10 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడదన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డా. ఓ. దిలీప్ కిరణ్, రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.ఎచ్ .చలపతిరావు పార్వతీపురం డి.ఎస్.పి. ఏ. సుభాష్ , ఎస్ బి. సి. ఐ. యెన్. శ్రీనివాసరావు జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఎస్ వి డి కళాశాలలో ఈనెల 22 న జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ కు జరగనున్న ఫిలిమ్స్ పరీక్షలకు రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ చింతల చలపతిరావు ఆధ్వర్యంలో ఓవరాల్ పరీక్ష కేంద్రాల ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్లకు పరీక్షల నిర్వహణపై గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ చింతల చలపతిరావు, డి.ఎస్.పి సుభాష్ లు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో 17 పరీక్ష కేంద్రాలలోనూ సీతానగరంలో రెండు పరీక్ష కేంద్రాలలోనూ బొబ్బిలిలో 13 కేంద్రాలలోనూ ఈ పరీక్షలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 32 పరీక్ష కేంద్రాల ఇన్చార్జిలు నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్మలక్ష్మీపురంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలలోగలధర్మ లక్ష్మీపురంలో 104 అధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ ఫిజిసియన్ కన్సెప్ట్ , డాక్టర్ పి. అభినవ్ కుమార్ వైద్య శిభిరం నిర్వహించారు. 32మందికి వైద్య పరీక్షలు చేపట్టి మందులు పంపిణీ చేశారు. అనంతరం నీలకంఠాపురంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఈ సందర్భంగా వైద్యాధికారి అభినవ్ కుమార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజారాణి, 104 సిబ్బంది మరియు ఎం.ఎల్.హెచ్ .పి, కె పుష్పలత , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతు పండించిన మొత్తం ధాన్యం సేకరణ చేయాలి

పాలకొండ సబ్ కలెక్టర్ కి మెమోరాండం అందజేసిన ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లాలో 72 వేల హెక్టార్లో వరి సాగుతున్న నేపథ్యంలో సుమారు మూడు లక్షల పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారుల అంచనాలని, అందులో 1,92,000 మెట్రిక్ టన్నులు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు సేకరిస్తామని తెలియజేశారని, వీరి లక్ష్యం మేరకు జనవరి 11 నాటికి 1,80,000 సేకరించినట్టుగా తెలియజేసి ఉన్నారని, తదుపరి ధాన్యం సేకరణ ఏ విధంగా చేస్తారో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతులలో ఆందోళన కలుగుతుందని ఇదే అదునుగా భావించి దళారులు, మిల్లర్లు రైతులు మరింత దోచుకునే అవకాశం ఉంటుందని కావున రైతు పండించిన పంట అంతటినీ ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ పాలకొండ సబ్ కలెక్టర్‌కి గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా సాగు నీటి వసరు ఉన్న పాలకొండ, వీరఘట్టం, జిఎం వలస, గరుగుబిల్లి, సీతానగరం వంటి మండలాల్లో అపరాల పంట మధ్యలో వరి కుప్పలు నూర్పు చేయకుండా ఉన్నాయని, అపరాల పంట చేతికి అందిన తర్వాత వరికుప్పల నూర్చి రైతులు ధాన్యం అమ్ముకోవడం ఆనవాయితీగా వస్తుందని సంఘం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు వివరించారు. కావున ప్రభుత్వం తమ టార్గెట్ ను పెంచి రైతు వద్ద నేటికీ సుమారు 1,50,000 మెట్రిక్ టన్నులు ధాన్యం ఉన్నాయని అందులో పాలకొండ వీరఘట్టం మండలాల్లో సుమారు 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉన్నాయని వాటిని సేకరించి రైతులను దళారుల పాలు కాకుండా చూడాలని సబ్ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే వారి స్పందించండి రైతులు రోడ్డుకు ఎక్కడం ఖాయమని అటువంటి పరిస్థితి కి ప్రభుత్వందే బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. ఆయనతో పాటు కిమిడి రామ్మూర్తి నాయుడు, పిట్ట రమణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత

విశాలాంధ్ర-భామిని: ఏనుగుల గుంపు దాడిలో మృతిచెందిన గోరుశెట్టి చిన్నారావు కుటుంబాన్ని గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కూరంగి మాట్లాడుతూ మృతుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, మండలంలో తాలాడ, ఘనసరా, కీసర కోసలి, బాలేర్ గ్రామ రైతుల ఆరుగాలం కష్టపడి పండించే పంటలు ఏనుగుల గుంపు దాడితో నష్టపోతున్నారని రైతులకు సరైన పరిహారం అటవీ శాఖ అధికారులు అందించాలని, శాశ్వతంగా ఏనుగుల తరలించే చర్యలు చేపట్టా లన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు గుజ్జ జనర్ధన్ తదితరులు పాల్గొన్నారు.